హైదరాబాద్ వార్త



నేడు సద్దుల బతుకమ్మ

ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త : నగరంలో ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకుని లుంబినీ పార్క్, అప్పర్ ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నెల 22వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ అదనపు సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు.

•తెలుగు తల్లి ఫ్లైఓవర్, కర్బాలా మైదాన్ నుంచి వచ్చే వాహనాలకు ట్యాంక్‌బండ్ మీదుగా అనుమతి లేదు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అనుమతించబోమని పోలీసులు తెలిపారు •సికింద్రాబాద్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను కర్బాలా మైదాన్ దగ్గర బైజిన్ హౌస్ మీదుగా తెలుగు తల్లి ఫ్లైఓవర్ వైపు డైవర్ట్ చేస్తారు. ఎక్బాల్ మినార్ నుంచి వచ్చే వాహనాలను తెలుగు తల్లి ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తారు • పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా వచ్చే వాహనాలను నెక్లెస్ రోటరీ ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ఐమాక్స్ రూట్‌లోకి డైవర్ట్ చేస్తారు • నల్లగుట్ట నుంచి బుద్ధభవన్ వైపు వాహనాలకు అనుమతి లేదు. నల్లగుట్ట క్రాస్ రోడ్డు దగ్గర రాణిగంజ్, నెక్లెస్ రోడ్డు వైపు ఈ వాహనాలను మళ్లిస్తారు • హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్, అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలు ఇక్బాల్ మినార్ వైపు వెళ్లి యూటర్న్ తీసుకుని తెలుగు తల్లి జంక్షన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై నుంచి వెళ్లాల్సి ఉంటుంది • ముషీరాబాద్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను కవాడిగూడ క్రాస్ రోడ్డు దగ్గర మళ్లిస్తారు. అలాగే సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను డీబీఆర్ మిల్స్ వద్గర కట్టమైసమ్మ ఆలయం, తెలుగు తల్లి ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తారు •జిల్లాల నుంచి వచ్చే ఆర్టీసి బస్సులను జేబీఎస్ బస్‌స్టేషన్, స్వీకార్ ఉపకార్ దగ్గర డైవర్ట్ చేస్తారు. సిటీ బస్సులను కూడా కర్బాలా మైదాన్ దగ్గర మళ్లిస్తారు •సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వాహనాల కోసం స్నోవరల్డ్, ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ గార్డెన్ పక్కనే పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యాశాఖ టిఎన్‌జిఓ ఉద్యోగుల మహిళలు

బేగంబజార్, అక్టోబర్ 21ప్రభాతవార్త: తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ ఉద్యోగులు, మహిళలు బతుకమ్మ వేడుకలల్లో పాల్గొన్నారు. విద్యాశాఖ టిఎన్‌జిఓ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, బాస్కర్, డేవిడ్,టిఎన్‌జిఓ ప్రతినిధులు సుజాత,గీతా,వైదిక్‌శాస్త్రి, నర్సింగ్‌రావు, శ్రీధర్,శ్రీని వాస్, బి.రవికుమార్, ఫిరోజ్ అహ్మద్,ప్రియాదేవిఠాకూర్,ముజాహిద్‌అలీ పాల్గొన్నారు.

పల్లె బాట పట్టిన పట్టణం

దసరాకు సొంతూళ్లకు తరలిన జనం.. ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిన రైళ్లు, బస్సులు

రెట్టింపు ఛార్జీలతో దోపిడీ.. ప్రయాణికుల రద్దీని సొమ్ముచేసుకునేందుకు ప్రైవేట్ బస్సులు రంగంలోకి దిగాయి. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో రిజర్వేషన్‌లు లభించని దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల్లో వెళ్తున్నారు. దీంతో సాధారణ రోజుల్లో విధించే ఛార్జీలను రెట్టింపు చేసి వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖకు రూ.980 వరకు ఛార్జీ ఉంటే రూ.1600లకుపై గా వసూలు చేస్తున్నారు. విజయవాడకు 450 ఉంటే రూ.800 వరకు డిమాండ్‌కు తగ్గట్లుగా వసూలు చేస్తున్నారు. దీంతో బస్సులు, రైళ్లతోపాటు కార్లు, బైక్‌లువంటి సొంత వాహనాల్లోనూ నగరవాసులు పల్లెబాట పట్టారు. దీంతో పలుటోల్ ప్లాజాల వద్ద వాహనాలు పెద్దఎత్తున బారులు తీరాయి. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరో రెండు మూడురోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగనుంది.

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: నగర ప్రజలు సొంతూరు బాటపట్టారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులతో మహాత్మాగాంధీ, జూబ్లీబస్‌స్టేషన్‌ల వద్ద పెద్దఎత్తున రద్దీ కనిపించింది. ఆదివారం సద్దుల బతకమ్మ, సోమవారం దసరాకావడంతో జిల్లాలకు వెళ్లే బస్సులు కిక్కిరిసి బయలుదేరాయి. ఈనేపథ్యంలో ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసి 5,250 బస్సులను నడిపేందుకు ప్రణాళికులు రూపొందించింది. రోజువారి రాకపోకలు సాగించే సుమారు 3,500 బస్సులకు తోపాటు ఇప్పటివరకు 1700ల బస్సులను అదనంగా నడిపినట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు.

బస్సులు, రైళ్లు కిటకిట.. నాంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు కిటకిటలాడుతున్నాయి. రెగ్యూలర్ రైళ్లలో చాలారోజుల క్రితమే రిజర్వేషన్లు బుక్ కావడంతో చాలామంది జనరల్ బోగీలను ఆశ్రయించారు. దీంతో దూరప్రాంతలకు వెళ్లే సాధరణ బోగీలు సైతం ప్రయాణికులతో నిండిపోయాయి. హైదరాబాద్ నుంచి కాకినాడ, నర్సాపూర్, తిరుపతి, కర్నూల్, విశాఖ, భువనేశ్వర్ తదితర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు సుమారు 1.85లక్షల మంది రైళ్లలో ప్రయాణం చేస్తారు. పండగ సెలవుల దృష్ట్యా గత మూడు రోజులుగా ప్రతిరోజు 25వేల మంది అదనంగా ప్రయాణం చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
వి హనుమంతరావు

కాచిగూడలో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త : రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. శనివారం కాచిగూడలో డివైన్ డివోటీస్ ఆధ్వర్యంలో దుర్గామాతను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వానికి అమ్మవారి దీవెనలు ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ బద్దుల శిరీష, ఓంప్రకాశ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్‌తో పాటు పాల్గొన్న వారిలో శ్రీకాంత్, ప్రమోద్‌కుమార్, మణియాదవ్, వినయ్, భరత్, వరుణ్, దీపక్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగల అరెస్టు

స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపిస్తున్న ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్సైకుమార స్వామి

నాచారం, అక్టోబర్ 21 ప్రభాతవార్త: పార్కుచేసిన బైకులను వరుసగా చోరీ చేసి తప్పించుకొని తిరుగుతున్న ఐదుగురి దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 3.5లక్షల విలువజేసే బైకులను స్వాధీనం చేసుకున్న సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి కథనం ప్రకారం. కొత్తగూడం జిల్లా ముసలిమడుగుకు చెందిన డ్రైవర్ పనిచేసే ముతుకూరి సన్ని(22), ఇదే జిల్లా బద్రాచలంకు చెందిన కుమాప్తి దిలీప్ (21), వల్లపు నాని (20) ప్రస్తుతం కీసర విలేజ్‌లో వీరు ముగ్గురు కలిసి ఉంటున్నారు. ఈదేవిదంగా వీరి స్నేహితులైన జగిత్యాలకు చెందిన మీసాల ప్రేమ్‌కుమార్, (22), నక్క శేఖర్(21),రత్నం తధితరులు ముఠాగా ఏర్పడి ఆయా ప్రాంతాల్లో పార్క్ చేసి ఉన్న బైకులను ఇటీవల వరుసగా చోరీ చేసి విక్రయిస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఈ క్రమంలో బైకుల బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ధర్యాప్తు మొదలు పెట్టారు. ఎట్టకేలకు సీసీపుటేజీల సహాయంతో పోలీసులకు ఐదుగురు దొంగలు చిక్కారు. వీరి వద్ద నుంచి 4వల్సర్లు, స్ప్లెండర్ ప్లస్,ఫాసిల్ వాహనాన్ని పోలీసులు స్వాదీనం చేసుకుకొని ఐదుగురిని అరెస్టు చేయగా బద్రాచలంకు చెందిన రత్నం పరారీలో ఉన్నాడు. ఈ కేసును మల్కాజిగిరి డీసీపీ,ఏసీపిపర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎస్సై కుమారస్వామి ధర్యాప్తు చేస్తున్నారు.

కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచా

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సీతాఫల్‌మండిలో కారు గుర్తు చూపిస్తు ఓట్లు అభ్యర్థిస్తున్న పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమమే పరమావదిగా వ్యవహరించామని, నిరంతరం ప్రజలకు సేవలను అందించే కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు కరోనా రోజుల్లో కూడా ప్రజలను ఆదుకున్న ఘనత తమదేనని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యాక్రమంలో భాగంగా శనివారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని నామాలగుండు, ఉప్పరిబస్తీ, బ్రాహ్మణబస్తీ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వావరి కష్ట సుఖాల్లో భాగస్వాములమవుతున్నామని అన్నారు. కేవలం ఎన్నికలు, ఓట్ల కోసం కాకుండా ప్రజలు కరోనా రోజుల్లో ఇబ్బంది పడ్డ దశలో తమ వ్యక్తిగత సాయం అందించామని ఆక్సిజన్ సిలిండర్‌లు, ఇంజక్షన్‌లు, నిత్యవసర సరుకులు సమకూర్చామని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో నేతలు కార్పొరేటర్‌లు శైలజ, సామలహేమ, నేతలు కిషోర్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, కిరణ్‌కుమార్, త్రినేత్ర గౌడ్, కరాటేరాజు, గరికపోగుల చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు తీసుకుని మోసం చేసి భయపెడుతున్నారు

న్యాయం చేయాలంటూ ప్రభుత్వానికి ఎన్ఆర్ఐల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త: దేశంకానీ దేశంలో నివసిస్తూ స్వదేశానికి వచ్చిన తమవద్దకు పలుమారుల్ల వచ్చి పెట్టుబడులు పేర భారీ మొత్తంలో మోసం చేయడమే కాక ఇదేంటని ప్రశ్నించిన తమను చంపేస్తామని బెదిరిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పలువురు ఎన్నారైలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమెరికాకు చెందిన వైద్యుడు పొట్లూరి ప్రకాశ్‌లాల్, ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగి టీచర్‌గా పనిచేస్తున్న మరియా వివరాలు వెల్లడించారు. తాము కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి అందించాలన్న ఉద్దేశ్యంతో 2019లో హైదరాబాద్‌నగరానికి వచ్చామన్నారు. ఈక్రమంలో గుంటుపల్లి శ్రీనివాస్‌రావు, పద్మజా దంపతులు తమకు పరిచయమయ్యారని, వారిద్వారా సయ్యద్ ఖాజా అనేవ్యక్తి కూడా కలిశాడన్నారు. ఓకన్స్ట్రక్షన్ కంపెనీ పేరుతో కొల్లూరు, భువనగిరి, అమీన్‌పూర్‌లలోని వెంచర్లు వేస్తున్నామని అందులో పెట్టుబడి పెడితే రెట్టింపు వస్తుందని తమను నమ్మించారన్నారు. తద్వారా వచ్చిన సొమ్ముతో ఇంకా పేదలకు సాయం చేయవచ్చని మభ్యపెట్టారన్నారు. దీంతో ఒక విడతలో రూ.3కోట్లు, మరోవిడతలో 2.75కోట్లు వారికి ముట్టచెప్పామన్నారు. రోజులు గడుస్తుండగా ..వారికి పెట్టుబడి విషయంపై అడుగగా బెదిరింపులకు దిగారని రౌడీషీటర్ అయిన సయ్యద్ ఖాజా తమను చంపెస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని వాపోయారు.

వాచాతి గ్రామ గిరిజన మహిళల పోరాట స్ఫూర్తి దేశానికే ఆదర్శం

ప్రదర్శన నిర్వహించిన ప్రజాసంఘాలు

చిక్కడపల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త: తమిళనాడులోని వాచాతి గ్రామ వీర మహిళలపై ఆఘయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేప్ నేరస్తులపై అక్కడి వీరమహిళలు అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారని, వీర మహిళకు మద్దతుగా తెలంగాణ రైతు సంఘం, ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, తెలంగాణ గిరిజన సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అభినందన ప్రదర్శన శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద జరిగింది. తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రైతు, ట్రైబల్ అసోసియేషన్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలిఎపారు. సారంపల్లి మల్లారెడ్డి, అరిబండి ప్రసాదరావు, మూడ్‌శోభన్ (తెలంగాణ రైతు సంఘం), బి.ప్రసాద్(వ్యవసాయ కార్మిక సంఘం), ఎం.ధర్మానాయక్ (గిరిజనసంఘం), ఆశాలత (మహిళాసంఘం), బాలపీర్(కెవిపిఎస్) పాల్గొన్నారు.

ఘనంగా సీబీఎస్సీ నేషనల్ ఎరోబిక్స్ చాంపియన్‌షిప్ వేడుక

పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులతో డిపిఎస్ చైర్మన్ మల్కా కొమురయ్య

నాచారం, అక్టోబర్ 21 ప్రభాతవార్త: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సీబీఎస్సీ నేషనల్ ఎరోబిక్స్ ఛాంపియన్‌షిప్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల నుంచి సుమారు 800 మంది ప్రతిభావంతులైన యువ ఎరోబిక్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కొరియో గ్రాఫర్ నైసీ జోసెఫ్ హాజరయ్యరు. కొరియోగ్రఫీ, యోగా, ఫిట్‌నెస్ గురించి విధ్యార్థులకు ఆవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా డిపిఎస్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యూకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమురయ్య మాట్లాడుతూ విధ్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విధ్యనందించడంతో పాటు క్రీడలకు, ఇత కార్యక్రమాలకు తాము ఎక్కువ ప్రియార్టి ఇస్తున్నామని చెప్పారు. స్కూల్ ప్రిన్సిపల్ సునితారావు, వైస్ ప్రిన్సిపల్ గౌరి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్‌తో పాట పలువురు పాల్గొన్నారు.

డబ్బులే.. డబ్బులు!

పోలీసుల తనిఖీల్లో నగదు స్వాధీనం

డబ్బులను స్వాధీనం చేసుకున్న అబిడ్స్ పోలీసులు

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ నేపథ్యంలో భాగంగా అబిడ్స్ పోలీసులు సోదాలు చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో 45లక్షల 90వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మారాజు, అబిడ్స్ఎసిపి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో అబిడ్స్ పోలీసులు చిరాగ్‌అలీ లైన్ కెఎల్ బిల్డింగ్ సమీపంలో వాహనాలను సోదాలు చేస్తున్నారు. మనోజ్‌కుమార్‌శర్మ, సయ్యద్ రహీముద్దీన్ ఖాద్రి, మహ్మద్ జాకీర్ హుస్సేనీలు వ్యాపారం చేస్తుంటారు. తాజ్‌మహల్ హోటల్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మా రాజు మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అభ్యుదయభావాల రసరంజని పరంపర నాటకం

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, అక్టోబరు 21 ప్రభాతవార్త : ఉన్నత విద్యలను అభ్యసించిన పిల్లలు తమ తల్లిదండ్రులు, మాతృదేశాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలేసి విదేశాలకు వెళ్లకూడదన్న నిబంధన, అభ్యుదయభావాలకు అద్దంపడుతూ తమ ఊరి ప్రజలు ఎవరూ విదేశాలకు వెళ్లకూడదని చేసుకున్న తీర్మానానికి అనుగుణంగా సాగే నాటకమే పరంపర అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి మీడియాకు తెలిపారు. ఈ నెల 26 గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6.30గంటల నుండి రసరజంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ గుడివాడ వారి సమర్పణలో కస్తూరి రాజశేఖర్ రచన; ద్వాదశి వెంకట చంద్రశేఖర్ దర్శకత్వంలో రూపొందిన పరంపర నాటకం రసరంజని ప్రతీనెలా నాటకం-ప్రేక్షకుడికి వినోదం, నటుడికి ఆనదం-అదే మాబాట, మామాట నినాదం, లక్ష్యంతో ప్రదర్శింపబడుతున్న నాటకంలో ఈ నాటక ప్రదర్శన ఉంటుందని, ప్రధాన పాత్రల్లో దేశరాజు చంద్రశేఖరశర్మ, గంజి శోభ, సంజయ్ ఆచార్య, మంజునాథ్, విజ్రాని, ఆళ్ల జనార్ధన్ తదితరులు ఆయా పాత్రల్లో నటిస్తారని, అధికసంఖ్యలో రంగస్థల నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి నాటకాన్ని ఆసాంతం తిలకించి రంగస్థలరంగాన్ని ప్రోత్సహించి విజయవంతం చేయాలని రమణాచారి కోరారు.

చార్మినార్ వద్ద బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంజుల రాణి

చార్మినార్, అక్టోబరు 21 ప్రభాతవార్త : ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని టిటియుసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటి మంజులు రాణి అన్నారు.దసరా సందర్భంగా శనివారం చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుంటి మంజల రాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చార్మినార్ వద్ద బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దూద్‌బౌలి,హుస్సేనీఆలం, పలువురు ప్రాంతాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

చార్మినార్, అక్టోబరు 21 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్‌దర్వాజ లోని పూలబండలో క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిష్టించిన శ్రీ దుర్గాదేవి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బిజెపి భాగ్యనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రమేష్ యాదవ్, ఆర్యన్ కుమార్, రవి యాదవ్, మహేష్, నర్సింగ్,సంతోష్‌లు శ్రీ దుర్గాదేవికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేశాను

మెహిదీపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ నాంపల్లి సెగ్మెంట్ టికెట్‌ను కేటాయించాలని కోరుతూ ఆపార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు చిన్నబత్తిని నవీన్‌కుమార్ ముదిరాజ్ శనివారం బిఆర్ఎస్ పార్టీ భవన్‌లో శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నబత్తిని నవీన్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ..తాను పార్టీలో తెలంగాణ ఉద్యమ సమయం నుంచి పనిచేస్తున్నానని తెలిపారు. రెండుసార్లు పార్టీ అధికారంలో ఉన్నా ఏనాడు పదవులను అడగలేదన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ ట్రేడ్‌యూనియన్ సెల్ రాష్ట్ర నాయకులు వరుస తిరుమలేష్ నాయలకులు సురేందర్, సతీష్, దిలీప్, సాయికృష్ణ, వెంకటేష్‌లు ఉన్నారు.

కంటోన్మెంట్‌లో బిజెపిని గెలిపించాలి : తులసీ రామ్

కంటోన్మెంట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను బారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి నేత వర్రి తులసీ రామ్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానాన్న మూడు పర్యాయాల పాటు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని, జాతీయ స్థాయిలో బిజెపి పార్టీలో అనేక ఽసేవలు అందించామన్నారు. ఈ ఎన్నికల్లో కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థిగా నిలబెట్టేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకుందన్నారు. తన గెలుపుకు అందరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్‌కు చెందిన పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి నాయకులు రమేష్ యాదవ్,భక్తులు

గోషామహల్ గ్రౌండ్‌లో పోలీసు అమర వీరుల దినోత్సవంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్

ట్యాంక్‌బండ్, రోటరిపార్క్‌లో బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ

అంబర్‌పేటలో అమ్మవారి మండపంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, చిత్రంలో దాసోజు నాగభూషనంచారి, మాతాజాగరణలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

చిన్నారులకు ప్రోత్సాహక నగదును అందిస్తున్న సామ సురేందర్‌రెడ్డి, 1వ వార్డు బాపూజీ నగర్‌లో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

6వ వార్డులో పూజలు చేస్తున్న లాస్య, పాండు యాదవ్ తదితరులు, అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

భక్తిశ్రద్ధలతో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

హైదరాబాద్.. అంబర్‌పేట డివిజన్ బాపునగర్ యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.నాగ భూషణంచారి, బిజెపి అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు దాసోజు నాగ భూషణంచారిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేడుకలను అన్ని వర్గాల వారు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.ఆనంద్‌గౌడ్, శ్యామ్‌రాజ్ పాల్గొన్నారు.

అష్టలక్ష్మీగంజ్ : గోషామహల్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలల్లో నిర్వహించిన మాతారాణి విశాల్ జాగరణ్ అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవినవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని దూల్‌పేటలో నిర్వహించిన మాతా జాగరణలో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.

మెహిదీపట్నం.. దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు కార్వాన్‌లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బస్తీలు, కాలనీలలో వెలసిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ బాలజీనగర్‌లో కొలువుదీరిన అమ్మవారి మండపం వద్ద కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నృత్యప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భరతనాట్యం చేసి స్థానిక భక్తులను ఆకట్టుకున్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు సామ సురేందర్‌రెడ్డి నృత్యప్రదర్శనలో ప్రతిభ కనరబరిచిన దీపిక చిన్నారికి రూ.5000 నగదును అందజేసి చిన్నారులందరని శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ప్రత్యేక పూజల్లో కాలనీ వాసులు మాధవరెడ్డి, మల్లిఖార్జున్, రామ్‌రెడ్డి, సత్యదేవ్, రాజేందర్, మహేష్ భక్తులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న జంపనప్రతాప్ కంటోన్మెంట్.. దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొన్నారు. పేదలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో టింకూ గౌడ్ ఆధ్వర్యంలో నెలకోల్పిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : లాస్య
అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ వార్డులోని భావన కాలనీ, సీతారాంపూర్, నందమూర్ నగర్, ఎల్ఐసీ కాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నివేదిత, జయరామ్ క్రిష్ణ, విశ్వనాథ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద్‌నగర్ కాలనీలో దసరా శరన్నవరాత్రులు పూజల్లో పాల్గొన్న గంగుమల్ల స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు గంగుమల్ల వరప్రసాద్, సుజాత



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ నరేష్

సాయినగర్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు
కెపిహెచ్‌బి కాలనీ.. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్ వెస్ట్‌లో స్థానిక నాయకులు శ్రీనాథ్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారి నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయినగర్ వెస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శివరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు వేల్ఫేర్ కమిటీ సభ్యులను సన్మానించారు.

వివేకానంద్‌నగర్ కాలనీలో..
యూసుఫ్‌గూడ.. దసరా శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా వివేకానంద్‌నగర్ కాలనీలో గంగుమల్ల స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గంగుమల్ల వరప్రసాద్, సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రతి సంవత్సరం అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. పూజల అనంతరం భవాని స్వాములకు, భక్తులకు, స్థానికులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమంతో పాటు వారిని సన్మానించి అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు.

దుర్గామాత పూజల్లో పాల్గొన్న డాక్టర్ కొరదాల నరేష్
మూసాపేట.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ బిజెపి పార్టీ యువమోర్చా నాయకులు శ్రీనాథ్ ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని శనివారం డాక్టర్ కొరదాల నరేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శేరిలింగంపల్లిలో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి దుర్గామాతకు విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాతకు ఈ తొమ్మిది రోజుల జరిగే పూజలు చాలా ప్రత్యేకమైనవని అన్నారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆఈ కార్యక్రమంలో మువ్వ సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం

ప్రాణాలను కాపాడటం కోసం కృషి
షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సిఐ రవీందర్

బేగంబజార్.. సమాజంలోని ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం అహర్నిలు కృషి చేస్తున్నారని షాహినా యత్‌గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో పోలీసులు కూడా పౌరులన్నారు. కాని వారికి భాద్యతలు ఉంటాయన్నారు. 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడుతున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఆర్పించిన పోలీసులకు ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు.

శాంతిభద్రతలను కాపాడటంలో
నిరంతరం కృషి : మంగళ్‌హాట్ సిఐ ఎన్.రవికుమార్
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ్‌హాట్ పోలీసులు, ఇన్‌స్పెక్టర్ ఎన్.రవికుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను కొనియాడారు. శాంతిభద్రతలను కాపాడటం కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. అందుకుగాను ప్రజలు కూడా పోలీసు అమరవీరులకు ఎంతో రుణపడి ఉంటారన్నారు. కులమతాలకు అతీతకంగా పోలీసులు తమ కర్తవ్యాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

పోలీసులది నిరంతర శ్రమ: అబిడ్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మారాజు
శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నట్లు అబిడ్స్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మా రాజు అన్నారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకునిపోలీసు అమరవీరుల సేవలు శ్లఘించారు. శాంతి భద్రతలను కాపాడేందుకుగాను అనునిత్యం పోలీసులు పాటుపడుతున్నట్లు చెప్పారు. అరాచక శక్తుల హింసాకాండకు పోలీసులు బలై పోతున్నార న్నారు. సమాజ శ్రేయస్సు కొరకు ముందు ఉంటున్నట్లు చెప్పారు.

అహర్నిశల కృషి: సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ సిఐ కె.ముత్తు
సమాజంలోని ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం అహర్నిలు కృషి చేస్తున్నారని సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో పోలీసులు కూడా పౌరులన్నారు. కాని వారికి భాద్యతలు ఉంటాయన్నారు. 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడుతున్నట్లు చెప్పారు. విధినిర్వహణలో ప్రాణాలను ఆర్పించిన పోలీసులకు ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు
మరువలేనివి : గోషామహల్ ట్రాఫిక్ సిఐ కె.మహేష్‌గౌడ్
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.మహేష్‌గౌడ్ పోలీసు అమరవీరుల త్యాగాలను కొనియాడారు. శాంతిభద్రతలను కాపాడటం కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. అందుకుగాను ప్రజలు కూడా పోలీసు అమరవీరులకు ఎంతో రుణపడి ఉంటారన్నారు. 24గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు.

పోలీసు అమరవీరులకు ఎంతో
రుణపడి ఉంటాం : అబిడ్స్ ట్రాఫిక్ సిఐ ఎల్.రవికుమార్
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను కొనియాడారు. శాంతిభద్రతలను కాపాడటం కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. అందుకుగాను ప్రజలు కూడా పోలీసు అమరవీరులకు ఎంతో రుణపడి ఉంటారన్నారు. 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు.

119 అసెంబ్లీ స్థానాల్లో మహిళలతో పోటి

జై మహాభారత్ పార్టీ ప్రకటన

సమావేశంలో భగవాన్ శ్రీఅనంతవిష్ణు

సైఫాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త: జై మహాభారత్ జాతీయ పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 అసెంబ్లీ ఎన్నికల్లో పోటిచేస్తుందని, అన్ని స్థానాల్లో మహిళలు, యువతులు పోటీ చేస్తారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు భగవాన్ శ్రీఅనంతవిష్ణు (ప్రభు) తెలిపారు. ఈ మేరకు శనివారం సైఫాబాద్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసి తొలి జాబితాలో 7 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సంపూర్ణ మద్యాపాన నిషేదం అమలు, భూలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు 200 గజాల స్థలాన్ని ఉచితంగా పంపిణి, గృహలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి 32 వేల రూపాయలు విలువచేసే సోలార్ స్టవ్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రుక్మిణినాయక్, ఎన్ఆర్ఐ మహ్మద్ ఇక్తార్ ఖాద్రీ, అబ్దుల్ ఖాదర్, షాహనాద్, ఉమారాణి పాల్గొన్నారు.

మండపాలలో అన్నదానం, బతుకమ్మ సంబరాలు

అన్నదానంలో పాల్గొన్న విజయారెడ్డి, పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న విజయారెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయా రెడ్డి శనివారం సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. అనంతరం బాల, బాలికలకు విజయా రెడ్డి పుస్తకాలను పంపిణీ చేశారు. తదుపరి మహిళలకు పసుపు, కుంకుమ ఇచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ని కలిసి అభినందించిన
నిజాంపేట్ కార్పోరేషన్ నాయకులు
నిజాంపేట్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన భాజపా సీనియర్ నాయకులు నల్లు ఇంద్రాసేనా రెడ్డిని శనివారం నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఆర్.ఎస్.రాజు, రామచంద్ర నాయక్, పుచ్చపల్లి అజయ్ కుమార్‌రెడ్డి, మైలారం అశోక్, శీలం క్రిష్ణారెడ్డి, సుమన్ గుగ్గిలం, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుళ జాతీయ సంస్థ సినాప్సిస్‌తో
విఎన్ఆర్ వీజేఐఈటి అవగాహన ఒప్పందం

సినాప్సిస్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న విఎన్ఆర్ వీజేఐఈటి

నిజాంపేట్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి అంతర్జాతీయంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో పేరొందిన సినాప్సిస్ (ఇండియా) ఈడిఎ సాఫ్ట్‌వేర్ సంస్థకి నడుమ అవగాహన ఒప్పందం జరిగింది. సినాప్సిస్ సంస్థలో యూనివర్సిటీ ప్రోగ్రాం స్పెషలిస్ట్ డాక్టర్ సంకల్ప కుమార్ సింగ్, విఎన్ఆర్ వీజేఐఈటి ప్రధానాధ్యాపకులు డాక్టర్ సిడి నాయుడు శనివారం ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా సంకల్ప్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విఎన్ఆర్ వీజేఐఈటి విద్యార్థులు సినాప్సిస్ యూనివర్సిటీ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంలోని కోర్సులు చదివే వీలుంటుందని, ఇరు సంస్థలు కలిసి అధ్యాపక శిక్షణ కార్యక్రమాలను, కార్యశాలలను నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. సినాప్సిస్ సంస్థకు చెందిన డాక్టర్ అలివేలుమంగ నీలకంఠం, బాలకృష్ణ, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : కూన శ్రీశైలం గౌడ్

వాకర్స్‌తో మాట్లాడుతున్న శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త : ఈ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్‌ను బొందపెట్టడం ఖాయమని అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధి, ఉషోదయ కాలనీలోని పార్క్‌లో వాకర్స్‌ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి, ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి, కుత్బుల్లాపూర్‌లో కమలం జెండా ఎగరేయాలని కోరారు. తొమ్మిదేళ్ళ కెపి వినేకానంద్ పాలనలో కుత్బుల్లాపూర్‌కు ఒరిగింది శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, వాకర్స్, సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

23, 24న ఘంటసాల, కాంతారావు నాటకాల ప్రదర్శన

సైఫాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త: తెలుగు చలనచిత్ర సీమ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ హీరో కత్తి కాంతారావు జీవిత చరిత్రలను రెండు రోజుల పాటు నాటకరూపంలో ప్రదర్శించనున్నట్లు రచయిత, దర్శకుడు భాస్కరుని సత్యజగదీష్, కళ పత్రికా సంపాదకుడు డాక్టర్ మహ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. మధురం, కళావిపంచి సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో దసరా ధమాకా పేరిట చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయగానసభలో ఈ నెల 23వ తేదీ సాయంత్రం స్టేషన్ ఘనాపూర్‌కు చెందిన శ్రీసాయి సంతోషి సురభి నాట్య మండలి కళాకారులచే ఘంటసాల నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. 24వ తేదీన సాయంత్రం కత్తి కాంతారావు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ రెండు నాటకాలు ఉచిత ప్రదర్శన ఉంటుం దని, నాటకాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఏర్పాటు

తొలి జాబితాను విడుదల చేసిన కుమార్‌చౌదరియాదవ్
సైఫాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పది రాజకీయ పార్టీలు కలిసి 'తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్'గా ఏర్పడ్డాయి. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ మాట్లాడుతూ తమ పార్టీ 119 స్థానాల్లో అభ్యర్థులను ఎన్నికల భరిలోకి దించుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన తొలి జాబితాను విడుదల చేసి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. కైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అనిల్‌రెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి గోపాలకృష్ణచౌదరి, సనత్‌నగర్ నుంచి బి.శ్రీకర్‌యాదవ్, మల్కాజ్‌గిరి నుంచి కె.అర్జున్, ఉప్పల్ నుంచి కుమార్‌చౌదరి, ముషీరాబాద్ నుంచి విక్రమ్‌యాదవ్, అంబర్‌పేట నుంచి రాజుగౌడ్, నాంపల్లి నుంచి ఎండి ఖలీల్, కార్వాన్ నుంచి ఎండి అంజాద్, కుత్బుల్లాపూర్ నుంచి జయశ్రీగౌడ్, కూకట్‌పల్లి నుంచి ప్రసన్న రావు, పఠాన్‌చెరు నియోజకవర్గం నుంచి మారమోని శ్రీశైలంయాదవ్ పోటి చేస్తారని వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు విక్రమ్‌యాదవ్, ఎం.శ్రీశైలంయాదవ్, బి.శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

కెసిఆర్ హాట్రిక్ పగ్గాలు చేపట్టాలి

ఎమ్మెల్యే దానం నాగేందర్

పాస్టర్ల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు బొకేతో స్వాగతం పలుకుతున్న పాస్టర్ డాక్టర్ పీటర్ బొజ్జ

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : ఫిల్మ్‌నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖైరతాబాద్ పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం ప్రార్థన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖైరతాబాద్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ పీటర్ బొజ్జ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజవకర్గ పరిధిలోని నూటయాభై మంది పాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విజయం సాధించి కెసిఆర్ మళ్ళీ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టాలి, దానం నాగేందర్ తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందాలని పాస్టర్లు ఆశీర్వదించారు. అనంతరం దానం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత క్రిస్టియన్ల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి జి.జీవన్, చైర్మన్ ఎం.ప్రభుదాస్, వైస్ చైర్మన్ జార్జ్ విలియం, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, పాల్ కరుణాకర్, ఐజాక్ జాన్సన్, మాథ్యూ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గ క్రిస్టియన్స్ యూత్ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా కందుల దిలీప్ అందుకున్నారు. దిలీప్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఇందిరానగర్, గాంధీ నగర్, బేగంపేట్, పంజాగుట్ట ప్రాంతాలకు చెందిన 60మంది యువకులు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లైంట్‌లు శ్రీమతి కొడాలి విజయలక్ష్మి భర్త అచ్యుతరామయ్య, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-చుల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, బౌరంపేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ పద్ద ఉన్న "ప్రజ్వాస్ మెడోస్"లో సర్వే నం.బు 530/A, B & C, 531 పార్ట్, 532 & 534లోని గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్ కలిగి ఉన్న 2430 చ.అడుగులు నిర్మిత బిల్ట్-అప్ ఏరియాతో కలిసి 200.0 చ.గజాలు లేదా 167.2 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నం.43 పై డూప్లెక్స్ హౌస్ మొత్తం ఆదంతా దానికి తానే సంపూర్ణ యజమాని మరియు స్వాధీనదారునిగా ప్రకటిస్తున్నారు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ సం.25168/2023 తేది: 25.08.2023 ద్వారా కలిగి ఉన్నట్లు తెలియజేస్తున్నారు. మరియు ఆమె ప్రకటించునది ఏమనగా పై సదరు ఆస్తికి చెందిన ప్రియర్ టైటిల్ డాక్యుమెంట్ సం.2882/2007 తేది: 15.12.2007 పోగొట్టుకొన్నట్లు తెలియజేస్తున్నారు. మరియు శ్రీమతి కొడాలి విజయలక్ష్మి భర్త అచ్యుతరామయ్య పైన పేర్కొన్న ఆస్తిని శ్రీ గొల్లమారి సత్యనారాయణ రెడ్డి తండ్రి శ్రీ గొల్లమారి కోటి రెడ్డికి విక్రయం చేసే ఉద్దేశం ఉందని, అడ్వాన్స్ సేల్ పరిగణన నిమిత్తం భారీ సొమ్ము చెల్లింపు జరిగినట్లు ప్రకటిస్తున్నారు.
సదరు డాక్యుమెంట్లు దొరికినవారు, వారం రోజులలోగా ఈ దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును మరియు వారిని స్వాధీనపరచకోరుతున్నాము. ఎవరైనా వ్యక్తి/లు /బ్యాంక్‌లు/ఆర్థిక సంస్థలు పైన పేర్కొన్న సదరు ఆస్తికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, క్లైమ్, హక్కు, టైటిల్, ఆసక్తి, ఏవిధమైన స్వభావం గల వివాదం అయినా అతడు/ఆమె/వారు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలో అతని యొక్క/ఆమె యొక్క/వారి అభ్యంతరం క్లైమ్, హక్కు, టైటిల్ ఆసక్తి/వివాదాలు వివరాలతో వాటిని నిరూపించగల డాక్యుమెంటరీ నిరూపణలతో దిగువ సంతకందారుని సంప్రదించవలెను. విఫలమైతే శ్రీ గొల్లమారి సత్యనారాయణ రెడ్డి తండ్రి శ్రీ గొల్లమారి కోటి రెడ్డి ఎటువంటి అభ్యంతరాలు/క్లైమ్‌లు/ఏవరి యొక్క వివాదాల వివరాలు/వ్యక్తి/వ్యక్తులు ఏమీ లేవని విక్రయ వ్యవహారాలకు ప్రొసీడ్ అవుతారు. మరియు ఆ తర్వాత ఎటువంటి అభ్యంతరాలు, క్లైమ్‌లు, వివాదాలు ఏవీ పరిగణింపబడవు మరియు శ్రీ గొల్లమారి సత్యనారాయణ రెడ్డి తండ్రి శ్రీ గొల్లమారి కోటి రెడ్డి యొక్క విక్రయ వ్యవహారాలు చట్టబద్ధమైనవిగా, మరియు చెల్లుబాటు కలిగినవిగా పరిగణింపబడతాయి.

ప్రసాదరావు అప్పారి, న్యాయవాది
ఫ్లాట్ నం.103, కృష్ణారెడ్డి విల్లా, బ్లాక్-బి, ఇ.నం.1-11-271/D1/1038, గగన్‌విహార్ కాలనీ, భగవంతపురం, బేగంపేట, హైదరాబాద్,
ఇ-మెయిల్: advprasada.apkari@outlook.com
మొబైల్: 9582795964, 8106795964, 040-35941590

ఓడిపోతామనే భయంతో పోటీకి దూరంగా కిషన్‌రెడ్డి : కాలేరు వెంకటేష్

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో అంబర్‌పేట శంకర్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార

గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతరావును సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి

గోషామహల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి,గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతరావు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు.ఈమేరకు ఇసామియాబజార్‌లోని సి.కెమూర్తి నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోషామహల్ నియోజక వర్గంలో దివంగత మాజీ మంత్రి ఎం.ముఖేష్‌గౌడ్ చేపట్టిన అభివృద్ధి పనులే, మతం పేరిట రెచ్చగొట్టే ఎమ్మెల్యే టి.రాజాసింగ్ చేసిన అభివృద్ధి పనులు ఏమి లేవని ఆరోపించారు.మతం పేరిట రెచ్చగొట్టే వారిని ప్రజలు నమ్మవద్దన్నారు. తిరిగి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ,ఎబ్లాక్ కాంగ్రెస్ రోజి, జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.వెంకటేష్ పాల్గొన్నారు.

ఫార్మాసిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సతీష్ రాయనవేన

సతీష్‌కు నియామక పత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఫార్మాసిస్టు సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సతీష్ రాయనవేన నియమితులయ్యారు.ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిన సత్యనారాయణగౌడ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫార్మాసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్, బిజెపీలను ఓడించాలి : మంత్రి తలసాని

బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలను అభినందిస్తున్న మంత్రి తలసాని

కంటోన్మెంట్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: మాయమాటలతో మోసం చేసే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం తన నివాసంలో బన్సీలాల్‌పేట్, రాంగోపాల్ పేట్, జయనగర్, నల్లగుట్ట ప్రాంతాల్లో నివాసం ఉంటున్న యువకులు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు లింగ మూర్తి, శ్రీనివాస్,సురేశ్, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జెల శ్రీను పాల్గొన్నారు.

మంత్రి తలసానిని కలిసిన అపార్ట్‌మెంట్ వాసులు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : సనత్‌నగర్ డివిజన్‌లోని సాలిటరీ స్వామి అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్తా, కమిటీ సభ్యులు, సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డితో కలిసి శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులు తమ సమస్యల గురించి తెలియజేస్తూ, వచ్చే ఎన్నికలలో మూడవ సారి హ్యాట్రిక్ విజయం సాధించడానికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శ్రీకాంత్‌గుప్తా, సెక్రటరీ సురేష్‌రెడ్డి, ట్రెజరర్ జనార్ధన్, జాయింట్ ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ మోహన్ కుమార్, భరత్, రవి, శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

ఘాన్సీబజార్‌లో దుర్గామాత ఉత్సవాలు

దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకరపాల్,ప్రతినిధి మంజిరా నస్కర్

కార్వాన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మార్చాలి

మెహిదీపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త : కార్వాన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉస్మాన్‌బిన్ అల్‌హాజ్రిని మార్చాలని కోరుతూ ఆపార్టీ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం సిబ్బూసి సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దీపకేదాస్ ముసీని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్వాన్ నియోజకవర్గంలో పార్టీ కోసం ఏనాడు పనిచేయని వ్యక్తికి పార్టీ టికెట్‌ను కెటాయించారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తల ఉస్మాన్‌బిన్ అల్‌హాజ్రినీ వ్యతిరేకిస్తున్నారని వివరించారు. గత 30 సంవత్సరాలుగా ఎంతో మంది కార్యకర్తలు పార్టీ జెండాను మోస్తు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, అలాంటి వారికి కాకుండా కేవలం పైరవీలు చేసుకునే వారికి టికెట్ ఎలా ఇస్తారన్నారు. వెంటనే ఉస్మాన్‌బిన్‌ను మార్చి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు టికెట్‌ను ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు అఫ్సర్‌యూసూఫ్ జాహి, ముంగి రఘుపాల్‌రెడ్డి, ఆకుల చంద్రశేఖర్, రామ్‌కుమార్, గజిరే కిషన్, వనజలు ఉన్నారు.

కాంగ్రెస్ వేసే ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసమే

టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్న సత్యం శ్రీరంగం

